# Sakshi

## నవంబర్ 6న సబ్ ఇంజనీర్ రాత పరీక్ష

**సాక్షి, హైదరాబాద్:** దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(టీఎస్ఎస్పీడీసీఎల్)లో సబ్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి నవంబర్ 6న రాతపరీక్ష జరగనున్నట్లు సంస్థ యాజమాన్యం తన వెబ్‌సైట్లో ప్రకటించింది. అయితే, పరీక్ష వేళలను మాత్రం ప్రకటించలేదు. పరీక్ష తేదీలో మార్పులు జరిగితే అభ్యర్థులకు తెలుపుతామని పేర్కొంది. 153 సబ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్) పోస్టుల భర్తీకి గత జనవరిలో టీఎస్ఎస్పీడీసీఎల్ యాజమాన్యం ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే.